క్లుప్తంగా

నేడు ఉదయం 8 నుంచి విద్యుత్ కోతలు

కర్నూలు(అగ్రికల్చర్): ఈ నెల 6వ తేదీ (శనివారం) వివిధ ప్రాంతాల్లో విద్యుత్ లైన్‌ల మెయిన్‌టెనెన్స్ పనులు జరుగుతున్నందున ఉదయం 8 గంటల నుంచి మధ్యాహ్నం 3 గంటల విద్యుత్ సరఫరాకు అంతరాయం ఏర్పడుతుందని ఏడీఈ నాగప్రసాద్ తెలిపారు. టీబీఐ పీడర్ ఏరియాలోని డి.మార్ట్ పరిసరాలు, కృష్ణారెడ్డి నగర్, బాబా బృందావన్‌నగర్ పీడర్ ఏరియాల్లోని బాబా బృందావన్ నగర్, 4వ పట్టణ పోలీస్ స్టేషన్ ఏరియా, సంతోష్‌నగర్ సెక్షన్ పరిధిలోని వెంకటరమణ కాలనీ, మమత నగర్, లక్ష్మణ్‌సింగ్ కాలనీ, రామలింగేశ్వర్‌నగర్, పవర్ హౌస్ పరిధిలోని పాతబస్టాండ్, కింగ్ మార్కెట్, కల్లా, బెంగళూరు ఎంపోరియం, ఎర్రబురుజు ఏరియా, విటల్ నగర్, కర్నూలు డి 2 సబ్ డివిజన్ పరిధిలో కృష్ణానగర్, న్యూ కృష్ణానగర్, మారుతీ హోమ్స్, తారకరామ నగర్ ప్రాంతాల్లో విద్యుత్ సరఫరాకు అంతరాయం కలుగుతుందని, వినియోగదారులు విద్యుత్ అధికారులతో సహకరించాలని శుక్రవారం విద్యుత్ అధికారులు ఒక ప్రకటనలో కోరారు.

9న ఉగాది ఉత్సవాలు

కర్నూలు కల్చరల్: ఓల్డ్‌సిటీలోని లలితా పీఠంలో ఈ నెల 9న ఉగాది వేడుకలు నిర్వహిస్తున్నట్లు లలితా పీఠం పీఠాధిపతి మేడా సుబ్రహ్మణ్య స్వామి తెలిపారు. సాయంత్రం 6.30 గంటలకు బ్రహ్మశ్రీ మామిళ్ల పల్లి రాజేష్ శర్మతో పంచాంగ శ్రవణం, శ్రీభగవతి కోలాట మండలి వారిచే కోలాటం, ఉగాది పచ్చడి సేవనం, సంప్రదాయ సాంస్కృతిక కార్యక్రమాలు, తీర్థ ప్రసాద వితరణ కార్యక్రమాలు జరుగుతాయని పేర్కొన్నారు. అలాగే టీజీవీ కళాక్షేత్రంలో ఈనెల 9వ తేదీ ఉగాది సంబరా లు నిర్వహిస్తున్నట్లు కార్యక్రమ కన్వీనర్లు జి.వి. శ్రీనివాసరెడ్డి, సంగా ఆంజనేయులు తెలిపా రు. సాయంత్రం 5.30 గంటలకు నాదస్వరం, పంచాంగ శ్రవణం, ఉగాది కవి సమ్మేళనం, శాస్త్రీయ, జానపద నృత్య ప్రదర్శనలు, నందినీ అవార్డు గ్రహీతలకు సత్కారం ఉంటుందని పేర్కొన్నారు. సంప్రదాయ దుస్తులతో వేడుకల్లో పాల్గొనాలని విజ్ఞప్తి చేశారు.

10,11 తేదీల్లో జ్యోతి మహోత్సవాలు

కర్నూలు కల్చరల్: కల్లూరు చాముండేశ్వరి దేవి దేవస్థానంలో ఈనెల 10, 11 తేదీల్లో ఉగాది జ్యోతి మహోత్సవాలు నిర్వహిస్తున్నట్లు ఆలయ కమిటీ సభ్యులు తెలిపారు. 10వ తేదీ రాత్రి గంగా జలంతో నందికోల అభిషేకం, చాముండేశ్వరి దేవి జ్యోతి ఉత్సవం, భజన బృందాలతో భజనలు ఉంటాయని వెల్లడించారు. 11 వతేదీ తెల్లవారు జామున 4 గంటలకు జ్యోతి ఉత్సవాలతో పాటు ఖడ్గసేవ, నందికోల సేవ జరుగుతుందన్నారు.

గుండె ఆపరేషన్‌పై నేడు సదస్సు

కర్నూలు(హాస్పిటల్):గుండె ఆపరేషన్ (బైపాస్ సర్జరీ) గురించి ఈ నెల 7వ తేదీన ఆరోగ్య అవగాహన సదస్సు నిర్వహించనున్నట్లు కర్నూలు హార్ట్ ఫౌండేషన్ కార్యదర్శి డాక్టర్ పి. చంద్రశేఖర్ శుక్రవారం ఒక ప్రకటనలో తెలిపారు. సాయంత్రం 6 గంటలకు స్థానిక ఎ.క్యాంపులోని కర్నూలు హెల్త్‌క్లబ్‌లో ప్రారంభమయ్యే సదస్సులో ప్రముఖ గుండె, ఊపిరితిత్తుల శస్త్రచికిత్స నిపుణులు డాక్టర్ పీఎస్ఎన్ లక్ష్మణ స్వామి ప్రసంగిస్తారన్నారు.

25 నుంచి సత్యసాయి ఉచిత వేసవి శిక్షణ శిబిరం

కర్నూలు కల్చరల్: శ్రీ సత్యసాయి సేవా సమి తి ఆధ్వర్యంలో ఈనెల 25 నుంచి మే 5వ తేదీ వరకు ఉచిత వేసవి శిక్షణ శిబిరం నిర్వహిస్తున్నట్లు సేవా సమితి జిల్లా అధ్యక్షుడు మాకా అశోక్‌కుమార్ తెలిపారు. నెహ్రూనగర్‌లోని సత్యసాయి మందిరంలో ప్రతి రోజు ఉదయం 9 ను ంచి 11.30 గంటలకు శిబిరం జరుగుతుందని పేర్కొన్నారు. రోజువారి జీవితంలో ఉపయోగపడు శ్లోకాలు, ప్రార్థనలు, పిల్లల్లో మానవతా విలువలు పెంపొందించడానికి అవసరమైన కథలు, భారతీ సంస్కృతికి సంబంధించిన ప్రాథమిక వివరణ, పిల్లల్లో దాగి ఉన్న నైపుణ్యాల ను పెంపొందించే కార్యక్రమాలు, శారీరక వికాసానికి అవసరమైన ఆటలు, ధ్యానం, యోగా తదితర అంశాల్లో శిక్షణ ఉంటుందని పేర్కొన్నారు.

దళితులకు న్యాయం

కర్నూలు(సెంట్రల్): కాంగ్రెస్ పార్టీ అధికారంలో ఉంటే దళితులకు న్యాయం జరుగుతుందని డీసీసీ అధ్యక్షుడు కె.బాబురావు అన్నారు.శుక్రవారం పార్టీ కార్యాలయంలో నిర్వహించిన జిల్లా స్థాయి ఎస్సీ సెల్ సమావేశంలో ఆయన మాట్లాడారు. కార్యక్రమంలో ఎస్సీ సెల్ జిల్లా అధ్యక్షుడు లాజరస్, మాజీమంత్రి మూలింటి మారెప్పతోపాటు పలువురు ఎస్సీ సెల్‌నాయకులు పాల్గొన్నారు.

సీపీఎం అభ్యర్థిని గెలిపించండి

కర్నూలు(సెంట్రల్): కర్నూలు అసెంబ్లీ నుంచి సీపీఎం తరపున పోటీలో ఉన్న డి.గౌస్‌దేశాయ్‌ని గెలిపించాలని ఆ పార్టీ నాయకులు శుక్రవారం విస్తృత ప్రచారం నిర్వహించారు. పార్టీ నగరకార్యదర్శి టి.రాముడు, సీఐటీయూ నగర ప్రధాన కార్యదర్శి విజయ రామాంజనేయులు ఆధ్వర్యాల్లో 43, 17వ వార్డుల పరిధిలోని కాలనీల్లో ఇంటింటి ప్రచారం నిర్వహించారు.

టీడీపీకి కార్పొరేటర్ రాజీనామా

కర్నూలు (టౌన్): తెలుగుదేశం పార్టీకి నగర కార్పొరేటర్ కె. మానికరెడ్డి గుడ్‌బై చెప్పారు. 51వ వార్డు కార్పొరేటర్‌గా ఉన్న ఈమె తన వ్యక్తిగత కారణాలతో పార్టీ సభ్యత్వానికి రాజీనామా చేస్తున్నట్లు శుక్రవారం ప్రకటించారు. త్వరలో కాంగ్రెస్ పార్టీలో చేరుతున్నట్లు ఆమె వెల్లడించారు.

రికార్డుస్థాయిలో రాబడి

కరువులోనూ కర్నూలు మార్కెట్‌కు ఆదాయం

- లక్ష్యం రూ.6.15 కోట్లు.. సాధించింది రూ.7.59 కోట్లు
- రూ.1.44 కోట్ల అదనపు ఆదాయం
- 2022–23తో పోలిస్తే రూ.1.93 కోట్లు పెరుగుదల



వ్యవసాయ మార్కెట్‌లో పంట దిగుబడుల క్రయ విక్రయాలు

కర్నూలు(అగ్రికల్చర్): గతంలో ఎప్పుడూ లక్ష్యాలను సాధించని వ్యవసాయ మార్కెట్‌లు నేడు వాటిని అధిగమిస్తున్నాయి. ఏటేటా ఆదాయాన్ని పెంచుకుంటున్నాయి. వైఎస్ఆర్‌సీపీ ప్రభుత్వం ఏర్పాటు అయిన తర్వాత మొదటి సారిగా 2023–24 సంవత్సరంలో వర్షాభావం వల్ల కరువు పరిస్థితులు ఉత్పన్నమయ్యాయి. అటు ఖరీఫ్, ఇటు రబీ సీజన్‌లను కరువు వెంటాడింది. వర్షాభావం వల్ల దిగుబడులు పడిపోయాయి. అయినప్పటికీ కర్నూలు వ్యవసాయ మార్కెట్ కమిటీకి వ్యవసాయ ఉత్పత్తుల క్రయవిక్రయాల ద్వారా రికార్డుస్థాయిలో ఆదాయం లభించింది. కరువులోనూ మార్కెట్ కమిటీకి భారీ ఎత్తున ఆదాయం సమకూరడం వెనుక మార్కెట్ కమిటీ సమష్టి కృషి ఎంతగానో ఉంది. వ్యవసాయ మార్కెట్ యార్డుల్లో జరిగే లావాదేవీలపై వ్యాపారుల నుంచి ఒక్క శాతం ఫీజు వసూలు చేస్తారు.ఈ ప్రకారం 2023–24లో 6.15 కోట్లు రాబట్టాలని మార్కెటింగ్ శాఖ కర్నూలు మార్కెట్ కమిటీకి లక్ష్యాన్ని ఇచ్చింది. అయితే రికార్డు స్థాయిలో రూ.7.59 కోట్ల ఆదాయం రావడం విశేషం. లక్ష్యంతో పోలిస్తే రూ.1.44 కోట్ల ఆదాయం పెరిగింది. 2022–23లో వ్యవసాయ ఉత్పాదకత ఎక్కువగా ఉన్నప్పటికీ కర్నూలు మార్కెట్ కమిటీకి కేవలం రూ.5.66 కోట్లు మాత్రమే వచ్చింది. 2022–23తో పోలిస్తే 2023–24లో రూ.1.93 కోట్ల ఆదాయం పెరిగింది. 2021–22 వరకు ఈ మార్కెట్ కమిటీ ఎప్పుడూ లక్ష్యాలను సాధించలేదు. 2022–23 నుంచి మార్కెట్ కమిటీకి ఆదాయం పెరుగుతుండటం విశేషం.

మార్కెట్‌లో పెరిగిన నిఘా...

గతంలో మార్కెట్ యార్డులో జీరో వ్యాపారం జోరుగా సాగింది. మార్కెట్ కమిటీ ప్రత్యేక చర్యలు తీసుకొని జీరో వ్యాపారాన్ని సమూలంగా నిర్మూలించింది. మార్కెట్‌లో నిరంతరం గస్తీ నిర్వహించేందుకు ప్రత్యేక టీమ్‌లు కూడా ఏర్పాటు చేసింది. దీంతో అక్రమాలకు అవకాశం లేకుండా పోయింది. ఫలితంగా మార్కెట్‌కు ఆదాయం పెరిగినట్లు స్పష్టమవుతోంది.

ధరల పెరుగుదల కూడా కారణమే...

కర్నూలు వ్యవసాయ మార్కెట్ కమిటీకి రికార్డు స్థాయిలో ఆదాయం పెరగడానికి ప్రధాన కారణం ధరలు ఆశాజనకంగా ఉండటమే. 2023–24లో అన్ని రకాల పంటలకు ధరలు పెరిగాయి. కందుల ధర కనిష్టంగా రూ.9వేల నుంచి రూ.10వేలపైనే ఉండటం విశేషం. వేరుశనగ, మొక్కజొన్న, శనగలు, మినుములు, వాము, ఉల్లి ఇలా అన్ని రకాల పంటలకు ధరలు ఎక్కువగా ఉండటం రైతులకు కరువు సమయంలో ఎంతో ఊరటనిచ్చింది. ధరల పెరుగుదల వల్ల మార్కెట్ కమిటీకి రికార్డు స్థాయిలో ఆదాయం పెరిగింది. కరువులో దిగుబడులు తగ్గినప్పటికీ ధరలు మెరుగ్గా ఉండటం ఇటు రైతులకు ఉపశమనాన్ని ఇచ్చింది. మార్కెట్ కమిటీకి ఆదాయాన్ని తెచ్చి పెట్టింది.



కర్నూలు వ్యవసాయ మార్కెట్ కమిటీ కార్యాలయం

సమష్టి కృషి ఫలితంగా ఆదాయం పెరిగింది



మార్కెట్ కమిటీ పాలక వర్గం చొరవ, సిబ్బంది సమిష్టి కృషి వల్ల 2023–24లో మార్కెట్ కమిటీకి రికార్డు స్థాయిలో ఆదాయం వచ్చింది. 2023–24లో లక్ష్యం రూ.6.15 కోట్లు ఉండగా... రికార్డు స్థాయిలో రూ.7.59 కోట్లు సాధించాము. మార్కెట్‌లో నిఘా పెంచడం వల్ల అక్రమాలకు తావు లేకుండా పోయింది. దీంతో పాటు మార్కెట్‌లో కందులు, శనగలు, మొక్కజొన్న, వేరుశనగ తదితర పంటల ధరలు ఆశాజనకంగా ఉండటం ఆదాయం పెరగడానికి మరో కారణం. 2024–25లో మరింత జవాబుదారితనంతో పనిచేసి మార్కెట్‌కు ఆదాయం పెంచుతాము.

– గోవిందు, ఎంపిక శ్రేణి సెక్రటరీ, మార్కెట్ కమిటీ కర్నూలు

‘సీ విజిల్’ ఫిర్యాదులకు సత్వర పరిష్కారం

- ఎంసీసీ నోడల్ అధికారి జీ నాసరరెడ్డి



కర్నూలు(అర్బన్): ఎన్నికల ప్రవర్తనా నియమావళి ఉల్లంఘనలపై ‘సీ విజిల్ ’ యాప్ ద్వారా అందిన ఫిర్యాదులను సత్వరమే పరిష్కరిస్తున్నట్లు జిల్లా పరిషత్ సీఈఓ, మోడల్ కోడ్ ఆఫ్ కండక్ట్ (ఎంసీసీ) నోడల్ అధికారి జి. నాసరరెడ్డి చెప్పారు. శుక్రవారం ఆయన విలేకరులతో మాట్లాడుతూ ఈ యాప్ ద్వారా ఇప్పటి వరకు 144 ఫిర్యాదులు రాగా, అందులో సహేతుకమైన 96 ఫిర్యాదులపై విచారణ జరిపి చర్యలు చేపట్టడం జరిగిందన్నారు. ఇందులో 82 ఫిర్యాదులను నిర్ణీత సమయం 100 నిమిషాల్లోనే పరిష్కరించామన్నారు. ఎన్నికల ప్రవర్తనా నియమావళి ఉల్లంఘనకు సంబంధించి 25 మంది వలంటీర్లు, మెప్మా ఆర్‌పీ –1, కేఎంసీ డ్రైవర్ ఆప్కాస్ –2, హెచ్ కైరవాడి పీఏసీఎస్ అటెండర్ –1, ఎన్ఆర్ఈజీఎస్ ఫీల్డ్ అసిస్టెంట్ –1, డీఆర్‌డీఏ, ఐకేపీ వీఓఏలు –2, రైతు మిత్ర –1, బీజేపీ జిల్లా అధ్యక్షుడు కునిగిరి నీలకంఠపై ఎఫ్ఐఆర్ నమోదు చేయించామన్నారు. మొత్తం 34 మందిపై చర్యలు తీసుకున్నామని, ఇందులో 33 మందిని విధుల నుంచి తొలగిస్తూ ఉత్తర్వులు జారీ చేశామని, ఒకరిపై ఎన్నికల నియమావళి ఉల్లంఘించినందున కేసు నమోదు చేశామన్నారు. అలాగే గోడలపై రాతలు, పోస్టర్లు, బ్యానర్లు తదితర వాటిని వేల సంఖ్యలో తొలగించినట్లు చెప్పారు.

చిరస్మరణీయులు బాబూజీ



బాబూ జగ్జీవన్ రామ్ చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పిస్తున్న కమిషనర్ భార్గవ్‌తేజ, అధికారులు



జగ్జీవన్‌రామ్ జయంతి వేడుకల్లో ఆర్‌యూ వీసీ సుధీర్ ప్రేమ్‌కుమార్, ఇతర ప్రొఫెసర్లు

- మాజీ ఉప ప్రధాని బాబు జగ్జీవన్‌రాం జయంతి వేడుకల్లో వక్తలు

కర్నూలు(టౌన్):అణగారిన వర్గాల అభ్యున్నతికి, స మాజంలో అంతరాల తొలగింపునకు విశేష కృషి చేసి న మాజీ ఉప ప్రధాని బాబూ జగ్జీవన్‌రామ్ (బాబూజీ) చిరస్మరణీయులని వక్తలు కొనియాడారు. శనివా రం ఆయన జయంతి వేడుకలను నగరంలో ఘనంగా నిర్వహించారు. పలువురు ఆయన చిత్రపటాలకు పూ లమాలలు వేసి నివాళులర్పించారు. నగరపాలక కౌన్సి ల్ హాలులో నిర్వహించిన నిర్వహించిన బాబూజీ జయంతిలో నగరపాలక కమిషనర్ భార్గవ్ తేజ మా ట్లాడారు. కేంద్ర మంత్రిగా పరిపాలన దక్ష తతో ఆయ న తీసుకున్న నిర్ణయాలు దేశాభివృద్ధికి ఎంతో దోహదపడ్డాయన్నారు. భారత వ్యవసాయ రంగాన్ని ఆధునీకరించడంలో ఆయన పాత్ర చిరస్మరణీయమన్నారు. కార్యక్రమంలో నగరపాలక అదనపు కమిషనర్ రా మలింగేశ్వర్, మేనేజర్ చిన్నరాముడు, మున్సిప ల్ ఆరోగ్యశాఖ అధికారి డాక్టర్‌విశ్వేశ్వరరెడ్డి పాల్గొన్నా రు.

న్యాయవాదుల సంఘం ఆధ్వర్యంలో..

కర్నూలు (లీగల్) : కర్నూలు జిల్లా న్యాయవాదుల సంఘం ఆధ్వర్యంలో నిర్వహించిన దేశ ఉప ప్రధాని జగ్జీవన్‌రాం జయంతి వేడుకల్లో బార్ అసోసియేషన్ అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులు బి.కృష్ణమూర్తి, బీఎస్ రవికాంత్ ప్రసాద్, మహిళా ప్రతినిధి జి.సుమన రాణి పాల్గొన్నారు. ప్రజాస్వామ్య పరిరక్షణ కోసం ప్రతి న్యాయవాది కృషి చేయాలన్నారు. ఈ కార్యక్రమంలో వినియోగదారుల ఫోరం మెంబర్ ఎస్.నారాయణ, సీనియర్ న్యాయవాదులు వై.జయరాజ్, మాదన్న, చంద్రుడు, కె.ఓంకార్, రాముడు, బీసీ శేషన్న, రాజేష్, న్యాయవాదులు పాల్గొన్నారు.

ఆర్‌యూలో..

కర్నూలు కల్చరల్: సమాజంలో అంతరాలను తొలగించడానికి కృషి చేసిన మహనీయులు జగ్జీవన్ రామ్ అని రాయలసీమ విశ్వవిద్యాలయం వైస్ చాన్సలర్ ఆచార్య బి.సుధీర్ ప్రేమ్‌కుమార్ అన్నారు. శుక్రవారం వర్సిటీ సెనేట్ హాల్‌లో జగ్జీవన్‌రామ్ జయంతి కార్యక్రమం జరిగింది. ఆయన చిత్ర పటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. 1985 నుంచి జగ్జీవన్‌రామ్ జయంతిని సమతా దివస్‌గా జరుపుకుంటున్నామన్నారు. కార్యక్రమంలో వర్సిటీ సైన్స్ కళాశాల ప్రిన్సిపాల్, సీడీసీ డీన్ ఆచార్య సి.వి.కృష్ణారెడ్డి, పరీక్షల విభాగం డీన్ ఆచార్య పుచ్చా వెంకట సుందరానంద్, అకడమిక్ అఫైర్స్ డీన్ ఆచార్య భరత్‌కుమార్, రీసెర్చ్ డైరెక్టర్ ప్రొఫెసర్ విశ్వనాథరెడ్డి, కంట్రోలర్ ఆఫ్ ఎగ్జామినేషన్స్ డాక్టర్ ఎస్. వెంకటేశ్వర్లు, ఇంజినీరింగ్ కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ వై. హరి ప్రసాద్‌రెడ్డి, తదితరులు పాల్గొన్నారు.



వైఎస్ఆర్‌సీపీ నగర కార్యాలయంలో జగ్జీవన్‌రామ్ చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పిస్తున్న ఇంతియాజ్, నాయకులు

జగ్జీవన్‌రామ్ ఆశయ సాధనకు కృషి

కర్నూలు (టౌన్): బాబూ జగ్జీవన్ రామ్ ఆశయ సాధ నకు అందరం కృషి చేద్దామని వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ కర్నూలు అసెంబ్లీ అభ్యర్థి ఇంతియాజ్ పిలుపునిచ్చా రు.శుక్రవారం స్థానిక ఎస్ ఆర్ పేటలోని వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ నగర కార్యాలయంలో జగ్జీవన్‌రామ్ చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పించారు. ఆయన మాట్లాడుతూ అ ణగారిన ప్రజల హక్కుల కోసం జగ్జీవన్‌రామ్ చేసిన పోరాటం మరు వలేనిదన్నారు. రాష్ట్ర ము ఖ్యమంత్రి వైఎస్ జగన్ మోహన్‌రెడ్డి ఆయన అడుగుజాడల్లో నడుస్తూ, అణగారిన వర్గాల అభ్యున్నతికి కృషి చేస్తున్నారన్నారు. కార్యక్రమంలో పార్టీ నాయకులు, దళిత సంఘం నాయకులు పాల్గొన్నారు.

కాంగ్రెస్‌పార్టీ ఆధ్వర్యంలో..

కర్నూలు(సెంట్రల్) : మేరునగధీరుడు డాక్టర్ బాబూ జగ్జీవన్‌రామ్ అని డీసీసీ అధ్యక్షుడు కె.బాబురావు అన్నారు. శుక్రవారం జగ్జీవన్ రామ్ జయంతిని పురస్కరించుకొని కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో ఆయన చిత్ర పటానికి పూలమాల వేసి నివాళులర్పించారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ.. జగ్జీవన్‌రామ్ ఆశయ సాధనకు కాంగ్రెస్ పార్టీ కృషి చేస్తుందన్నారు. కార్యక్రమంలో మాజీ మంత్రి మూలింటి మారెప్ప, నాయకులు ఉండవెల్లి వెంకటన్న,బతుకన్న, పోతుల శేఖర్,ఆంజనేయులు పాల్గొన్నారు.

సీపీఎం ఆధ్వర్యంలో...

బుధవారపేటలోని భవానమ్మ గుడి సమీపంలో జగ్జీవన్‌రామ్ చిత్ర పటానికి సీపీఎం జిల్లా కార్యదర్శి డి.గౌస్‌దేశాయ్, నాయకులు ఎండీ అంజిబాబు, పీఎస్ రాధాకృష్ణ పూలమాలలు వేసి నివాళులర్పించారు. అనంతరం ఐదు రోడ్ల కూడలిలోని జగ్జీవన్‌రామ్ విగ్రహానికి వారు గజమాల సమర్పించి ఆయన సేవలను గుర్తుకు తెచ్చుకున్నారు.

జగన్‌తోనే సంక్షేమం, అభివృద్ధి సాధ్యం

- ఎమ్మెల్యే కాటసాని రాంభూపాల్‌రెడ్డి
- 41వ వార్డులో ఎన్నికల ప్రచారం

కల్లూరు: ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డితోనే సంక్షేమం, అభివృద్ధి సాధ్యమవుతుందని వైఎస్సార్‌సీపీ నంద్యాల జిల్లా అధ్యక్షుడు, పాణ్యం ఎమ్మెల్యే కాటసాని రాంభూపాల్‌రెడ్డి అన్నారు. శుక్రవారం కల్లూరు అర్బన్ 41వ వార్డు ఎన్‌టీఆర్ నగర్‌లో ఎన్నికల ప్రచారం చేశారు. ఇంటింటికీ వెళ్లి ఫ్యాన్ గుర్తుకు ఓటు వేయాలని అభ్యర్థించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ.. వైఎస్సార్‌సీపీ ప్రభుత్వంతోనే సంక్షేమం, అభివృద్ధి సాధ్యమన్నారు. ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి వలంటీర్, సచివాలయ వ్యవస్థలను ఏర్పాటు చేసి ఇంటి ముంగిటకే ప్రభుత్వ సేవలను తీసుకొచ్చారని తెలిపారు. గతంలో ఏ ప్రభుత్వమైనా ఈ స్థాయిలో ప్రజల గురించి ఆలోచించిందా? అన్నారు. గడప గడపకు మన ప్రభుత్వం , పార్టీ కార్యక్రమాల ద్వారా ప్రజాప్రతినిధులందరం ప్రజలతో మమేకమయ్యామని చెప్పారు. కల్లూరు అర్బన్‌లో ప్రాధాన్యతలను అనుసరించి వార్డుల్లో వివిధ అభివృద్ధి పనులు చేసినట్లు తెలిపారు.



వీకర్ సెక్షన్ కాలనీలో ప్రచారం చేస్తున్న ఎమ్మెల్యే కాటసాని రాంభూపాల్‌రెడ్డి

కూటమికి ఓటమి తప్పదు

రానున్న ఎన్నికల్లో టీడీపీ, జనసేన, బీజేపీ కూటమికి ఓటమి తప్పదని ఎమ్మెల్యే కాటసాని అన్నారు. 2014 ఎన్నికల్లో ఇదే కూటమి ఏర్పడి మోసపూరిత హామీలతో అధికారంలోకి వచ్చిందని, అధికారంలోకి వచ్చాక ప్రజలకు ఇచ్చిన హామీలను విస్మరించిందని తెలిపారు. మోసం చేసిన సంగతిని ప్రజలు ఇంకా మరిచిపోలేదన్నారు. ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి ప్రజా సంకల్ప పాదయాత్రలో ప్రజల ఇబ్బందులను చూశారన్నారు. వారికి అవసరమైన అంశాలను మేనిఫెస్టోలో చేర్చి హామీలన్నీ అమలు చేశారన్నారు. కార్యక్రమంలో స్థానిక కార్పొరేటర్ గాజుల శ్వేతారెడ్డి, కార్పొరేటర్లు లక్ష్మీకాంతరెడ్డి, కల్లూరు సింగిల్ విండో చైర్మన్ శివశంకర్‌రెడ్డి, వైఎస్సార్‌సీపీ ఎస్సీ విభాగం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి శివ, మాజీ జెడ్పీటీసీ పర్ల సుంకన్న, నాయకులు కవినాథ్‌రెడ్డి, శ్రీధర్‌రెడ్డి, ప్రతాప్ రెడ్డి, గంగులు, మాధవస్వామి, ఖాదర్, భాస్కర్‌రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

వైఎస్ఆర్‌సీపీ పాలనలో పేదలు సంతోషం

- ఎంపీ, ఎమ్మెల్యే అభ్యర్థులు రామయ్య, సతీష్

కర్నూలు సిటీ: ఐదేళ్ల వైఎస్ఆర్‌సీపీ పాలనలో పేదలు, వివిధ వర్గాల ప్రజలు సంతోషంగా ఉన్నారని ఆ పార్టీ ఎంపీ, ఎమ్మెల్యే అభ్యర్థులు బీవై రామయ్య, ఆదిమూలపు సతీష్ అన్నారు. శుక్రవారం కర్నూలు రూరల్ మండల పరిధిలోని పి.రుద్రవరం గ్రామంలో కుడా చైర్మన్ కోట్ల హర్షవర్ధన్ రెడ్డి, మాజీ ఎమ్మెల్యే మణిగాంధీతో కలిసి ఎన్నికల ప్రచారాన్ని నిర్వహించారు. వారికి పార్టీ నాయకులు, గ్రామస్తులు ఘన స్వాగతం పలికారు. గ్రామంలోని ప్రతి గడపకు వెళ్లి 58 నెలల జగన్ పాలనలో అమలు చేసిన సంక్షేమ పథకాలు, అభివృద్ధి పనులను వివరించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. గతంలో పల్లెల్లో అనారోగ్యానికి గురైతే పట్టణాలకు వచ్చేవారని, ఇప్పుడు గ్రామాల్లోనే వైద్య సేవలు అందుతున్నాయని తెలిపారు. ఫ్యామిలీ డాక్టర్, ఆరోగ్య సురక్ష కార్యక్రమం ద్వారా ఇంటికే వైద్యులు వచ్చి పరీక్షలు చేస్తున్నారని చెప్పారు. సచివాలయ వ్యవస్థ ద్వారా ప్రభుత్వ సేవలన్నీ స్థానికంగానే లభిస్తున్నారని తెలిపారు. ప్రభుత్వ స్కూళ్ల రూపురేఖలు మార్చడంతో పాటు, విద్యలో తీసుకొచ్చిన సంస్కరణల కారణంగా జాతీయ స్థాయి పోటీ పరీక్షల్లో ఏపీ విద్యార్థులు రాణిస్తారన్నారు. ఒక వైపు సంక్షేమం, మరోవైపు గ్రామాల్లో మౌలిక సదుపాయాలకు అత్యంత ప్రాధాన్యత ఇవ్వడంతో జిల్లాలో గతంలో కంటే 7 శాతం పేదరికం తగ్గిందన్నారు.

అవకాశం ఇవ్వండి..అభివృద్ధి చేస్తా



ఇంటింటి ప్రచారంలో ఇంతియాజ్‌ను గజమాలతో స్వాగతం పలుకుతున్న నగర డిప్యూటీ మేయర్ నాయకల్లు అరుణ, ఎస్సీ సెల్ నాయకులు రైల్వే ప్రసాద్

- వైఎస్ఆర్‌సీపీ కర్నూలు ఎమ్మెల్యే అభ్యర్థి ఇంతియాజ్
- 47 వ వార్డు ధర్మపేటలో ఇంటింటి ప్రచారం

కర్నూలు (టౌన్) : కర్నూలు ఎమ్మెల్యేగా తనకు అవకాశం ఇస్తే.. అభివృద్ధి చేసి చూపిస్తానని వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ కర్నూలు అసెంబ్లీ అభ్యర్థి ఇంతియాజ్ అన్నారు. శుక్రవారం రాత్రి స్థానిక 47 వ వార్డు పరిధిలోని ధర్మపేటలో ఆయన ఇంటింటి ప్రచారం నిర్వహించారు. నగర డిప్యూటీ మేయర్ నాయకల్లు అరుణ, పార్టీ ఎస్సీ సెల్ ప్రధాన కార్యదర్శి రైల్వే ప్రసాద్ ఆధ్వర్యంలో వార్డులో విస్తృతంగా పర్యటించారు. గడప గడపకు వెళ్లి ఓటర్లను పలకరించారు. జగనన్న సంక్షేమ ఫలాలు అందుతున్నాయా అని ఆరా తీశారు. అనంతరం ఇంతియాజ్ మాట్లాడుతూ పేద ప్రజలు అన్ని రంగాల్లో అభివృద్ధి సాధించాలంటే ముఖ్యమంత్రి జగనన్న వల్లే సాధ్యమన్నారు.వైఎస్ఆర్‌సీపీ ప్రభుత్వం ఎస్సీ, ఎస్టీ, బీసీ, మైనార్టీ వర్గాలకు అండగా ఉందన్నారు. టీడీపీ అధికారంలో ఉన్నప్పుడు ప్రజలకు ఏం చేసిందో చెప్పాలన్నారు. త్వరలో జరిగే ఎన్నికల్లో తనకు ఓటేసి ఆశీర్వదిస్తే అందరినీ కలుపుకొని కర్నూలును అభివృద్ధి పథంలో నిలుపుతానన్నారు. కార్యక్రమంలో స్థానిక పార్టీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

బాధిత రైతులను ఆదుకుంటాం

కర్నూలు సిటీ: ఈ.తాండ్రపాడు గ్రామంలో గడ్డివాముల దగ్ధమై నష్టపోయిన రైతులను అన్ని విధాలుగా ఆదుకుంటామని వైఎస్ఆర్‌సీపీ కోడుమూరు ఎమ్మెల్యే అభ్యర్థి డా.ఆదిమూలపు సతీష్ భరోసా ఇచ్చారు. గ్రామంలో ఈనెల 3,4తేదీల్లో జరిగిన అగ్నిప్రమాదాల్లో ఏడుగురు రైతులకు చెందిన పది గడ్డివాములు కాలిపోయాయి.దీంతో బాధిత రైతులు తీవ్ర ఆందోళనలో ఉన్నారు. పశుసంపద కోసం నిల్వ చేసుకున్న మేత కాలిపోవడంతో వారికి దిక్కుతోచడం లేదు. విషయం తెలుసుకున్న ఎమ్మెల్యే అభ్యర్థి సతీష్ పార్టీ మండల నాయకులు డి.వాసు, చిన్న లక్ష్మన్న, స్థానిక నాయకులు వెంకటేశ్వర్లు, భాస్కర్‌తో కలిసి శుక్రవారం గ్రామానికి చేరుకుని బాధిత రైతులను పరామర్శించారు. అధైర్యపడకండి, అగ్ని ప్రమాదంలో నష్టపోయిన విషయాన్ని ఉన్నతాధికారుల దృష్టికి తీసుకెళ్లి పరిహారం అందేలా చూస్తానని హామీ ఇచ్చారు. కాగా కాలిపోయిన గడ్డివాముల నుంచి ఇంకా పొగలు వస్తుండటంతో ఆయన వెంటనే అగ్నిమాపకశాఖ అధికారులను రప్పించి ఆర్పివేయించారు.



బాధిత రైతులతో ఎమ్మెల్యే అభ్యర్థి డా.ఆదిమూలపు సతీష్

వ్యాధులు ప్రబలకుండా చర్యలు తీసుకోవాలి



నిల్వ నీటిని పరిశీలిస్తున్న డీఎంహెచ్‌ఓ డాక్టర్ వై. ప్రవీణ్‌కుమార్

కర్నూలు(హాస్పిటల్): వ్యాధులు ప్రబలకుండా చర్యలు తీసుకోవాలని డీఎంహెచ్‌ఓ డాక్టర్ వై. ప్రవీణ్‌కుమార్ చెప్పారు. శుక్రవారం ఆయన స్థానిక ఎ.క్యాంపులోని మెరిడియన్ ఫంక్షన్ హాలు వద్ద ఉన్న యూపీహెచ్‌సీని తనిఖీ చేశారు. అక్కడ జరుగుతున్న ఫ్రైడే డ్రైడే కార్యక్రమాన్ని పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ వ్యాధులు ప్రబలకుండా ఉండాలంటే దోమల నివారణ చర్యలు చేపట్టాలని తెలిపారు. దోమల వల్ల డెంగీ, మలేరియా, ఫైలేరియా, చికున్ గున్యా, మెదడువాపు వ్యాధులు వచ్చే అవకాశాలు ఉన్నాయన్నారు. దోమలు వృద్ధి చెందకుండా చర్యలు తీసుకోవాలని తెలిపారు. దోమ పుట్టుకను నివారించేందుకు ప్రభుత్వం ఎన్నో చర్యలు చేపడుతోందని, ప్రజలు కూడా సహకరించాలని కోరారు. వారంలో ప్రతి శుక్రవారం డ్రైడేగా పాటించి ప్రతి ఒక్కరూ తమ ఇళ్ల చుట్టుపక్కల ప్రాంతాల్లో నీరు నిల్వ ఉండకుండా చూసుకోవాలని, ఇళ్ల పరిసరాల్లో పాత కూలర్లు, టైర్లు, డ్రమ్ములు, కొబ్బరి చిప్పలు, రోళ్లు, పగిలిన కుండలు లేకుండా చూసుకోవాలని చెప్పారు. ఓవర్‌హెడ్ ట్యాంకులపై మూతలు ఉంచాలని, దోమలు రాకుండా కిటికీలు, బయట తలుపులకు మెష్‌లు ఏర్పాటు చేసుకోవాలన్నారు. శరీరాన్ని పూర్తిగా కప్పి ఉంచే దుస్తులు ధరించాలని, నిద్రించే సమయంలో దోమ తెరలు ఉపయోగించాలని ప్రజలకు అవగాహన కల్పించారు. ఎండాకాలంలో ప్రజలు జాగ్రత్తగా ఉండాలని, ఆరోగ్య కార్యకర్తలు, ఆశా కార్యకర్తలు దగ్గర ఓఆర్‌ఎస్ ప్యాకెట్లు తప్పకుండా ఉండాలని ఆయన సూచించారు. అనంతరం అక్కడికి వచ్చిన వారికి ఓఆర్‌ఎస్ ప్యాకెట్లు పంపిణీ చేశారు.

గుమ్మజ్ దర్గాలో ఇంతియాజ్ ప్రత్యేక ప్రార్థనలు



ఉస్మానియా కళాశాల వద్ద దర్గాలో ప్రత్యేక ప్రార్థన చేస్తున్న ఇంతియాజ్

కర్నూలు (టౌన్) : నగరంలోని స్థానిక ఉస్మానియా కళాశాల వద్ద ఉన్న గుమ్మజ్ దర్గాలో శుక్రవారం వైఎస్ఆర్‌సీపీ కర్నూలు నియోజకవర్గ అభ్యర్థి ఇంతియాజ్ ప్రత్యేక ప్రార్థనలు చేశారు. తర్వాత సమీపంలోని హజ్రత్ సయ్యద్ షా అబ్దుల్ లతీఫ్ లౌబాలి దర్గాను దర్శించుకున్నారు. కార్పొరేటర్ షేక్ యూనస్‌బాషా, పార్టీ నాయకులతో కలిసి 10 వార్డులో విస్తృతంగా పర్యటించారు. అనంతరం స్థానిక 49 వ వార్డు పోలీసు లైన్ మసీదులో ఇఫ్తారు విందులో పాల్గొన్నారు. కర్నూలు పార్లమెంట్ వైఎస్ఆర్‌సీపీ అభ్యర్థి బీవై.రామయ్య, కర్నూలు నియోజకవర్గ వైఎస్ఆర్‌సీపీ సీనియర్ నాయకులు అహ్మద్ అలీఖాన్, నగర వైఎస్ఆర్‌సీపీ నాయకులు పాల్గొన్నారు.